# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**• ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**



తాండూరు: మున్సిపల్‌లోని 25వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



కులకచర్ల : ముజాహిద్‌పూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

తాండూరు, జనవరి 3: తాండూరు నియోజక వర్గం అభివృద్ధితో పాటు ప్రజా సేవే లక్ష్యంగా పాలన సాగిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణంలో 25వ వార్డుతో పాటు, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో ఆరు గ్యారెంటీ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే నేరుగా దర ఖాస్తులను స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాల వద్ద అధికా రులు, ప్రభుత్వ సిబ్బంది దరఖాస్తులను ప్రజల నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో తాండూరుకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని విధాల అభివృద్ధి పనులను చేస్తామన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులున్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

**తాండూరు రూరల్:** ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను నిరుపేదలకు అందేలా చూస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మండలంలోని సంగంకలాన్, మల్కాపూర్, కోటబాసుపల్లి, కొత్లాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపిస్తామన్నారు. ప్రజాసంక్షేమ ధ్యేయంగా ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్, జడ్పీటీసీ గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూపా వెంకట్ రాంరెడ్డి, సర్పంచులు నాగార్జున, సాయిలు, మేఘనాథ్‌గౌడ్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

**కులకచర్ల :** పేద సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తామని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని, దీని ద్వారా ప్రతి పేదవానికి పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ లక్ష్మీఆనంద్, మండల ప్రత్యేక అధికారి సరళాదేవి, గ్రామ ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**పరిగి:** అర్హులందరూ అభయహస్తం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసు కోవాలని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ బి.హరిప్రియ సూచించారు. బుధవారం పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పాల్గొన్న వారు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయహస్తం కింద లబ్ధి పొందడానికి అర్హులైన వారు పూర్తి వివరాలతో దరఖాస్తులు అందజే యాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని వారు అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, ఎంపీవో దయానంద్, సర్పంచ్ జి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ జి.పద్మమ్మ, నాయకుడు వెంకట్ రాములు పాల్గొన్నారు.

**వికారాబాద్ :** వికారాబాద్ మండల పరిధిలోని గోధుమగూడ, పులుమద్ది గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వారు వివరించారు. దరఖాస్తు ఫారాలను నింపేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సుభాషిణి, ఎంపీపీ చంద్రకళ, ఎంపీడీవో సత్తయ్య, మండల వ్యవసాయాధికారి జ్యోతి, ఎంపీవో నాగరాజు, సర్పంచ్‌లు మాధవరెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.

**బషీరాబాద్ :** పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంపీపీ కరుణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని భోజ్యానాయక్‌తండాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకాలు పొందుతున్న వాళ్లు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, ఎంపీడీవో రమేశ్, సర్పంచ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులతో పాటు మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగడిరైచూర్ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు కూడా ఆరు గ్యారెంటీ పథకాలకు ధరఖాస్తు చేసుకొవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్‌తో పాటు వైస్ ఎంపీపీ రహమత్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీవో పాండు, డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని బురాన్‌పూర్, ఏర్పుమళ్ల, రోటిబండతండా, లగచెర్ల, చిల్‌ముల్‌మైలారం,నాస్కంపల్లి, కాకర్లగండితండాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామ సభల్లో ఎంపీడీవో వెంకన్‌గౌడ్, తాసిల్దార్లు వెంకటేశ్, దానయ్య, డీటీ రవికుమార్, ఆర్ఐ రవిచారి తదితరులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**దోమ:** మండల పరిధిలోని కిష్టాపూర్, పలుగుతండా, గంజిపల్లి, మైలారం, ఖమ్మం నాచారం, గొట్లచెల్కతంగా గ్రామ పంచాయతీలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గొట్లచెల్కతండాలో తహసీల్దార్ పురుషోత్తంతో కలిసి సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ ప్రజా పాలన సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**మర్పల్లి:** మండలంలోని వీర్లపల్లి, సిరిపురం, జంషాదపూర్, గనాపూర్ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు డీఎల్‌పీవో అనిత తెలిపారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల ఆరు వరకు అర్హులందరూ గ్రామసభల్లో పాల్గొని గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రాజమల్లయ్య, ఏపీఎం మధుకర్, ఏపీవో అంజిరెడ్డి, నాయకులు సుభాస్‌యాదవ్, రవీందర్, ఖలీమొద్దీన్, శేఖర్‌యాదవ్, ప్రభాకర్, సురేశ్, రాములు యాదవ్ ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

**ధారూరు:** మండల పరిధిలోని మోమిన్‌కలాన్, అంతారం, దోర్నాల్, ధారూరు స్టేషన్ గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎంపీవో షఫీఉల్లా, ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, సుజాత, రేణుక, తహసీల్దార్ భువనేశ్వర్, ఏపీవో సురేశ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఝాన్సీలక్ష్మి, ఏఈవో సంజువ్ రాథోడ్, అధికారులు పాల్గొన్నారు.



వికారాబాద్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



బషీరాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ కరుణాఅజయ్‌ప్రసాద్



పరిగి: గడిసింగాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ

## నేడు మర్పల్లికి అసెంబ్లీ స్పీకర్ రాక..

మర్పల్లి, జనవరి 3: మర్పల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించే ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమానికి అసెంబ్లీ స్పీక ర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ రానున్నట్లు తహసీ ల్దార్ గణేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం అనంతరం మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేస్తారని ఆయా గ్రామాల లబ్ధి దారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు..

## పరిగిలో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

పరిగి టౌన్, జనవరి 3 : పరిగి పట్టణంలోని ఏబీఎస్ ప్లాజా ఫంక్షన్ హాలులో గురువారం ఉదయం 11 గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముకుంద నాగేశ్వర్, బి.రవికుమార్, అంతిగారి విద్యాసాగర్ తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులు హాజరు కావాలని వారు కోరారు.

## నేడు మోత్కూర్‌లో ప్రజాపాలన సదస్సు

దోమ,జనవరి 3: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న అభయహస్తం ప్రజాపాలన సదస్సుకు పరిగి ఎమ్మెల్యే టి .రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలలి జయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రైల్వే పీసీఓఎం నాగ్యా నాయక్‌కు సన్మానం



మర్పల్లి, జనవరి 3: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు స్టాప్ ఏర్పాటుకు కృషిచేసిన పీసీఓఎం నాగ్యా నాయక్‌ను మండల నాయకులు సత్కరించారు. బుధవారం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలులో మర్పల్లికి వచ్చిన ఆయనను సాధన సమితి సభ్యులు కలిశారు. బీదర్ నుంచి మచిలీపట్నం వెళ్లే సూపర్‌ఫాస్ట్ రైలును మర్పల్లిలో ఆపాలని, రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్‌కు రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో వెంకటేశం, నర్సింహులు, శేఖర్‌యాదవ్, రమేశ్ మిత్ర, పాండు, గోపాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ



దోమ, జనవరి 3: మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్క రించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేశారు.అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు స్వాతిని యువకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు స క్రియ నాయక్, రవిందర్, రవికుమార్, సోమ్లానాయక్ యువజన సంఘం సభ్యులు అంజి, నర్సింహులు, యాదయ్య, పరశురామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్, జనవరి 3: నూతన సంవత్సరం సందర్భంగా వికారాబాద్ విద్యుత్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ ఎలక్ట్రిసిటీ డీఈ సంజీవ్‌ను బుధవారం కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ విద్యుత్ సర్కిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, నాయకులు మధుసూదన్ రెడ్డి, సీహెచ్ కృష్ణ, శ్రీకాంత్, రవీందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.